ప్రజాశక్తి

శుక్రవారం 30 జూన్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

నేడు వామపక్షాల నిరసనలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వచ్చిన వినాశకర విద్యుత్ విధానాలతో ప్రజలపై మోయలేని భారాలు పడుతున్నాయి. ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో గృహ వినియోగదారులు, వ్యాపారులు, పరిశ్రమల నిర్వాహకులపై విద్యుత్ భారాలు పెరిగిపోయాయి. కరెంట్ స్విచ్ వేయాలంటేనే 'షాక్' కొడుతుందనే ఆందోళనలో వినియోగదారులు ఉన్నారు. కేంద్రం ఒత్తిడి మేరకు రాష్ట్ర ప్రభుత్వం మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా సిపిఎం, ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలోని విద్యుత్ సంస్థలు, సబ్ స్టేషన్ల వద్ద శ నిరసనలు తెలిపేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు.

జయప్రదం చేయండి

డి.వి.కృష్ణ, వై.నరసింహారావు,
సిపిఎం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కార్యదర్శులు

విద్యుత్ భారాలను ఉపసంహరించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా సబ్ స్టేషన్‌లు, విద్యుత్ సంస్థల వద్ద శుక్రవారం నిరసనలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలి.

డవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో

బాదుడు

- గృహ కనెక్షన్లకు రూ.2వేలు, కమర్షియల్‌కు రూ.5 వేలు
- విజయవాడ సర్కిల్ పరిధిలో 4వేల మందికిపైగా నోటీసులు
- నెల రోజుల్లో చెల్లించాలని గడువు విధింపు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

అదనపు విద్యుత్ వినియోగం పేరుతో ప్రభుత్వం వినియోగదారుల నడ్డి విరుస్తోంది. స్థిర, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, ఆలస్యంగా కట్టినందుకు సర్‌ఛార్జి, ట్రూఆప్, ఇంధన కొనుగోలు సర్దుబాటు ఛార్జీలే కాకుండా డెవలప్‌మెంట్ ఛార్జీల పేరుతోనూ అదనపు భారం మోపుతోంది. ఏపి సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎపిసిపిడిసిఎల్) విద్యుత్ పంపిణీ సంస్థ విజయవాడ సర్కిల్ పరిధిలో సుమారు 4500 విద్యుత్ కనెక్షన్లు అదనపు ఛార్జీల జాబితాలో ఉన్నట్లు సమాచారం. వినియోగదారుల విద్యుత్ వినియోగ చరిత్రను తనిఖీ చేసిన తర్వాత వారి నుండి అదనపు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. సంబంధిత ఏరియా లేదా గ్రామానికి చెందిన లైన్‌మెన్లతోపాటు డిపార్ట్‌మెంట్ చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఇలు) వినియోగదారుల కరెంటు మీటర్లను తనిఖీ చేసి అదనపు లోడ్ ఛార్జీలను పేర్కొంటూ జరిమానాలు విధిస్తున్నారు. ఎసిలు, ఫ్యాన్లు, లైట్లు, రెఫ్రిజరేటర్లు తదితరాల సంఖ్య ఆధారంగా అదనపు లోడ్‌ను నిర్ణయిస్తున్నారు. ఈసంఖ్య స్థిరంగా ఉండదని, విద్యుత్ వినియోగాన్ని బట్టి ప్రతి మాసం మారుతూ ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అదనపు విద్యుత్‌ను వినియోగించుకున్నందుకు డెవలప్‌మెంట్ ఛార్జీలు చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. అయితే వినియోగదారులు తొలుత తీసుకునే కరెంట్ కనెక్షన్ల రకాలను బట్టి ఈ రేట్లు నిర్ణయిస్తున్నారు. గృహ సంబంధమైన కనెక్షన్ అయితే ఒక రేటు, కమర్షియల్ అయితే మరో రేటు ఉంటుంది. గృహ వినియోగానికైతే రూ.2వేల నుంచి రూ.2500 వరకు జరిమానాలు విధిస్తున్నారు. అదే వాణిజ్య అవసరాలకైతే అదనపు లోడ్ ఛార్జీల కింద రూ.3500 నుంచి రూ.5వేల వరకు జరిమానా విధిస్తున్నట్లు సమాచారం. దీంతోపాటు సెక్యూరిటీ డిపాజిట్లు కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం వాడుతున్న కరెంట్ తొలుత నిర్ణయించిన ప్రకారం కాకుండా తరచూ విద్యుత్ వినియోగం పెరుగుతూ ఉంటే అందుకనుగుణంగా సెక్యూరిటీ డిపాజిట్లు చెల్లించాల్సి ఉంటుంది. దీనికోసం అదనంగా కొంత మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా జిఎస్‌టితోపాటు అప్లికేషన్ ఫీజులు, తనిఖీ ఛార్జీలు, కనెక్షన్ ఛార్జీల కోసం

(మిగతా 6లో)

ఉప్పాల రాం ప్రసాద్ లేనిలోటు పూడ్చలేనిది

సంస్మరణలో సభలో మంత్రి జోగి, ఎంఎల్ఎ కొడాలి

ఉప్పాల రామ్‌ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి జోగి రమేష్ తదితరులు

ప్రజాశక్తి - పెడన

ఎప్పుడు పిలిస్తే అప్పుడు పలికే వ్యక్తి, వైసిపి అభివద్ధికి అహర్నిశలు కష్టపడి పని చేసిన మహనీయుడు, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ మన మధ్య లేకపోవడం ఇటు నియోజకవర్గానికి, పార్టీకి తీరనిలోటని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, గుడివాడ ఎంఎల్ఎ కొడాలి వెంకటేశ్వరరావు (నాని) అన్నారు. పెడనలో గురువారం జరిగిన రాంప్రసాద్ సంస్మరణ సభలో మంత్రి జోగి, ఎంఎల్ఎ కొడాలి తదితరులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ నియోజవర్గ ప్రజలకే కాకుండా అనేకమందికి తన వంతు సహాయం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాంప్రసాద్ కుటుంబం అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఎంతో అభిమానమన్నారు. రాం ప్రసాద్ కుమారుడు ఉప్పాల రాముకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా పరిషత్ అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

45 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ

విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.సిహెచ్.శ్రీనివాస్ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) విజయవాడ సర్కిల్ రీజనల్ కమిటీ సమావేశం కృష్ణలంకలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో యూనియన్ రీజనల్ అధ్యక్షులు ఎల్.రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు ఎన్‌టిఆర్‌జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో వేతన సవరణ గడువు ముగిసి 15 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. సంస్థ నష్టాలకు, ఉద్యోగుల వేతన సవరణకు ముడిపెట్టడం సమంజసం కాదన్నారు. సంస్థ నష్టాలకు ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితికి బాధ్యత వహించాల్సింది కూడా ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సంస్థ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారని, అనేక విభాగాల్లో జాతీయ స్థాయిలో రాష్ట్రానికి అవార్డులు రావడంలో ఉద్యోగుల పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ప్రమాదపు

(మిగతా 6లో)

ఆహ్వానము

ప్రజాశక్తి డాక్టర్స్ డే సందర్భంగా

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ

మరియు

ఉచిత మెగా వైద్య శిబిరం

వేదిక : షాదీఖానా, సింగ్‌నగర్, విజయవాడ.

తేది : 1-7-2023 శనివారం ఉదయం 9 గంటలకు

సభాధ్యక్షులు : శ్రీ ఎం.బి.నాథన్ గారు, ప్రజాశక్తి కన్వీనర్, ఉమ్మడి కృష్ణాజిల్లా.

ముఖ్య అతిథులు :

శ్రీ ఎస్.డిల్లీరావు గారు, I.A.S., జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, ఎన్‌టిఆర్ జిల్లా.

శ్రీ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గారు, I.A.S., కమిషనర్, విజయవాడ నగరపాలక సంస్థ

అతిథులు :

శ్రీ డాక్టర్ జి.సమరం గారు, I.M.A. పూర్వ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు

శ్రీ డాక్టర్ మాకినేని కిరణ్ గారు, ప్రముఖ వాస్క్యులర్ సర్జన్.

శ్రీ సిహెచ్. బాబూరావు గారు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.

శ్రీ డి.వి.కృష్ణ గారు, సిపిఐ(ఎం) ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి

శ్రీ వై. అచ్యుతరావు గారు, చీఫ్ జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

శ్రీ వై.తిరుపాల్‌రెడ్డి గారు, జనరల్ మేనేజర్, ప్రజాశక్తి.

శాస్త్రీయ సమాజం కోసం జెవివి సేవలు అవసరం

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -తిరువూరు : రోజురోజుకూ మూఢ నమ్మకాలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో వాటి నియంత్రణకు జనవిజ్ఞానవేదిక(జెవి వి) వంటి సైన్స్ ప్రచార సంస్థలు బలోపేతం అవ్వాల్సిన అవసరం ఉందని జెవి వి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ వల్లభనే ని రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక జ్యోతి నర్సింగ్ హోంలో జెవివి సభ్యత్వ నమోదు గోడ పత్రికను ఆయన ఆవి ష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడు తూ జెవివి సమాజంలో మూఢ నమ్మ కాల నియంత్రణకు కృషిచేయడంతో పాటు విద్య, వైద్య, పర్యావరణ పరి రక్షణ తదితర అంశాలపై కూడా ప్రజ ల్లో చైతన్యం పెంచడానికి నిరంతరం కృ షి చేస్తుందన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మా ణానికి జెవివి సేవలు అవసరమ ని, కాబట్టి ప్రతి ఒక్కరూ జెవివిలో చేరా లని ఆయన సూచించారు. ఈకార్యక్ర మంలో జెవివి రాష్ట్ర చెకుముకి కన్వీన ర్ ఎం.హరికృష్ణ, జిల్లా కార్యదర్శి ఎం. రాంప్రదీప్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.పాపారావు, డి.సుదర్శన్, జెవివి ప్రతినిధి పి.వి.శరత్ బాబు పాల్గొన్నారు.

మున్నేరులో పడి యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-వత్సవాయి : గేదెలు తోలుకొచ్చేందుకు వాగులో దిగి యువకుడి మృతిచెందిన సంఘటన మండలంలోని సింగవరంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దాది నాగరాజు (35), గేదెలు రెండు రోజుల నుంచి ఇంటికి రాకపోవడంతో మున్నేరులో ఉన్నాయని తెలియటంతో మున్నేరుకి వెళ్లి పరిశీలించగా పాయలో పడుకొని ఉన్నాయి. వాటిని బయటికి తోలుదామనే ఉద్దేశంతో ఆ పాయలోకి దిగుతూ లోతు ఎక్కువగా ఉండటంతో కాలుజారి నీళ్లల్లో మునిగిపోయాడు. దీంతో ఊపి రాడకపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. అతనికి భార్య ,కుమార్తె, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతున్న షిఫ్ట్ ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు సబ్ స్టేషన్ లో గత 22 సంవత్సరాలుగా షిఫ్ట్ ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తున్న నూనె లక్ష్మణ్ బాబు (53) ప్రమాదవశాత్తు ఈనెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యుత్ శాక్ కు గురయ్యారు. వెంటనే జగ్గయ్యపేటలోని ఓ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలలో చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందారు. ఈ విషయంపై మృతుని తమ్ముడు నూనె శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిల్లకల్లు ఎఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో ఎస్సీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా డెవలప్మెంట్ కోఆర్డినేషన్ , మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎక్కిరాల హనుమంతరావు కోరారు. శుక్రవారం నందిగామ బి సి, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్ ఆయన పరిశీలించారు. నందిగామలో విద్యార్థుల వసతికి సంబంధించిన విషయాలు, ఫుడ్ మెనూ, చదువు విద్యార్థులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకొని హాస్టల్ కి స్కూల్ కి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని సూచించారు . ఏమైనా సమస్యలు ఉన్నా యెడల ఆ సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే నేను కలెక్టర్ , ఛైర్మన్ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని విద్యార్థులకు తెలియజేశారు.

తిరువూరు యువకుడికి అవార్డు

ప్రజాశక్తి - తిరువూరు : దుబాయ్‌లో అంత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డ్ ను తిరువూరు యువకుడు సొంతం చేసుకున్నాడు. తిరువూ రుకు చెందిన ఇంగ్లీష్ మాజేష్ మాస్టర్ కుమారుడు వట్లూరి సికిందర్ గత మూడు సంవత్సరాలుగా దుబాయ్ లోని ఒక సెమీ గవర్నమెంట్ కంపెనీ లో మెకానికల్ ఇంజనీర్ గా పనిచే స్తున్నాడు. ఏడాదిలో కంపెనీ నిబంధన లు పాటిస్తూ, కొత్తకొత్త ఆవిష్కరణలు చేసిన ఉద్యోగులలో ఉత్తమ ఇంజనీర్లు గా గుర్తించి వారిలో సికిందర్ ఒకరు. ఆయనకు అంత్యంత ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ వ్యాల్యూ అవార్డును కంపెనీ సిఈఓ చేతుల మీదుగా అందుకున్నట్లు మాజేష్ గురువారం తిరువూరులో విలేకర్లకు వివరించారు.

ఏకలవ్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులో ఇందిరా కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన ఏకలవ్య మహారాజ్ విగ్రహాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం ఆవిష్కరించారు.. అనంతరం పలువురు నాయకులు ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ వైసిపి అధ్యక్షుడు గ్రామ ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏకలవ్యుడిది మహాభారతంలో గురుభక్తిని చాటే ఒక గొప్ప ఔన్నత్యం ఉన్న పాత్ర అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు పొన్నా లక్ష్మణరావు, , సొసైటి అధ్యక్షులు కాలవ పెదబాబు, కాలవ వాసుదేవరావు, గుగులోతు ఇందిరా,, తిమ్మసత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు

కెడిసిసిబికి రూ.42.28 కోట్ల లాభం

- బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు

ప్రజాశక్తి- నందిగామ : 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.42.28 కోట్ల లాభాలను కేడీసీసీబీ ద్వారా ఆర్జించి, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు దేశంలో 5 వ అతిపెద్ద బ్యాంకు గా గుర్తింపు పొందిందని కెడిసిసి బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. నందిగామ మండలంలోని రాఘవాపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు , నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు గురువారం ప్రారంభించారు. అనంతరం రైతులకు సొసైటీ ఖాతా పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రైతు సహకార వ్యవస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే మూతబడిన రాఘవాపురం సొసైటిని తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు. కేడీసీసీబీ ఛైర్మన్ తన్నీరు మాట్లాడుతూ నందిగామ మండలంలోని రాఘవపురం సొసైటి 25 సంవత్సరాల క్రితం సుమారు రూ.85 లక్షల అప్పుతో మూతపడిందని, అప్పటినుండి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమస్యలను స్థానిక శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్‌రావు బాధ్యతతో కేడీసీసీబీ దృష్టికి తీసుకువచ్చి సొసైటీ ప్రారంభానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. ఎమ్మెల్యే కోరిక మేరకు 25 సంవత్సరాల నుంచి ఏడాదికి రూ.7 లక్షల చొప్పున కట్టవలసిన వడ్డీని మొత్తం మాఫీ చేయడమే కాకుండా అసలు మొత్తం లో కూడా రూ.45 లక్షలను మాఫీ చేస్తూ కేడీసీసీబీ పాలకవర్గం తీర్మానం చేసిందన్నారు. కేడీసీసీబీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, సర్పంచ్ పెసరమల్లి సురేష్, సొసైటీ ఛైర్మన్ మంచాల చంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎంఎల్ఎ రక్షణనిధి

గురుకుల పాఠశాలలో సీట్లు పెంచాలని వినతి

ప్రజాశక్తి-తిరువూరు : వెనుకబడిన తిరువూరు నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాలల్లో పెరిగిన డిమాండ్ మేరకు సీట్ల సంఖ్య ను పెంచి అడ్మిషన్లు స్వీకరించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే రక్షణనిధి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరు గ నాగార్జునకు వినతిపత్రం అందజే శారు. గురువారం గుంటూరు జిల్లా కొల్లూరులోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి నియోజకవర్గంలో ని పలు హాస్టల్ సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు.

ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : ఎన్టీఆర్ జిల్లా సుజనా ఫౌండేషన్ ఇన్చార్జ్ వీరమాచినేని కిరణ్ వారి సారధ్యంలో నందిగామ నియోజకవర్గ సుజనా ఫౌండేషన్ ఇన్చార్జ్ కొంగర దుర్గాప్రసాద్ వారి ఆధ్వర్యం లో రైతుపేట లో గల చైతన్య కాలేజ్ ఎదురుగా ఉన్న యాక్సిస్ బ్యాంక్ పైన కంప్యూటర్, టైలరింగ్ ఉచితంగా శిక్షణ తరగతులు ప్రారంభించామని నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొంగర దుర్గాప్రసాద్ తెలియజేశారు. సుజనా ఫౌండేషన్ అధ్యక్షులు సుజనా చౌదరి వారి ఆశయాల మేరకు ఉమెన్ ఎంపవర్ మెంట్, మహిళా సాధికారత సాధించాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణలు ప్రారంభించామని తెలియజేశారు. ఈ ఉచిత శిక్షణ 300 రూపాయలతో అతి తక్కువ ఫీజులతో నిరుద్యోగ యువతకు శిక్షణ , ఉపాధి కల్పన కల్పించటం కోసం విద్యార్థులు ఎంచుకొనే కంప్యూటర్ కోర్సులు ఆధారంగా మహిళలు, పురుషులు బ్యాచ్‌ల వారీగా ఉంటుందన్నారు. ఎంచుకొనే కంప్యూటర్ కోర్సులు ఆధారంగా నెల రోజులు, మూడు నెలలు శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు.

మైలవరంలో..

'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై ప్రచారం

ప్రజాశక్తి-మైలవరం : రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బాబు ముఖ్యమంత్రి కావాలని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం సాయంత్రం భవిష్యత్తుకు గ్యారెంటీ, పల్లెనిద్ర లో భాగంగా ఉమా గ్రామంలో రెండో రోజు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో పత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుండి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు జగన్ కు సరైన గుణపాఠం చెప్పాల్సిన సమ యం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి గ్రామంలో జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పసుమర్తి యాదగిరి, గుగులోతు శివ నాయక్, మూడు రాంబాబు, కన్న జానకిరామ్ పాల్గొన్నారు.

శ్రమ రైతు ఉత్పత్తిదారుల సొసైటీ ఏర్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరొక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. స్వామి రామానంద ఆగ్రో మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (శ్రమ (ఎస్ఆర్ఏఎంఎ) ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని రైతాంగం ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆయన సూచించారు. ఈ సొసైటీ ద్వారా సంఘంలోని సభ్యుల ఉత్పత్తులను సరసమైన ధరలకు మార్కెట్ చేయడం, అధిక మార్కెటింగ్ ఖర్చులు మరియు అక్రమాల నుండి సభ్యులను రక్షించడం, సభ్యుల ఉత్పత్తిని శాస్త్రీయంగా నిల్వ చేయడానికి ఏర్పాట్లు చేయడం, వారికి సహాయపడే గ్రేడింగ్, మార్కెట్ సమాచారం సౌకర్యాలను అందించడం, రైతులకు అవసరమైన శిక్షణ ఇవ్వడం, రైతులకు అవసరమైన ఇన్పుట్స్ సరఫరాను మెరుగుపరచడం వంటివి ఏర్పాటు చేయడం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులోకి తీసుకురావడం తదితర సేవలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు 91540 22922 సంప్రదించాలని సూచించారు.

ఐవిఎం సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ (ఐవిఎం) సంస్థ డైరెక్టర్ డా.వేములపల్లి సురేష్ సమాజానికి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని చల్లపల్లి ఎస్ఐ సి.హెచ్. చిన్నబాబు అన్నారు. పురిటిగడ్డ ఐవిఎం ఆధ్వర్యంలో స్థానిక కోమలానగర్, నారాయణ రావునగర్‌లోని 80 మంది నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు విలువచేసే నిత్యవసర సరుకులు గురువారం ఐవిఎం డైరెక్టర్ సురేష్ బాబు తో కలిసి ఇత్యవసర సరుకులు పంపిణీ చేశారు. కరోనా నాటి నుంచి పేదలకు ప్రతినెలా ఐవిఎం ఆధ్వర్యంలో సహాయం అందిస్తున్నారు. ఎస్ఐ చిన్నబాబు ముఖ్య అతిధిగా పాల్గొని ఐవిఎం డైరెక్టర్ సురేష్ తో కలిసి పేదలకు సరుకులను అందించారు. ఐవిఎం ఆధ్వర్యంలో సురేష్ అందిస్తున్న సేవలను అభినందించారు.

జనసేన ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో సుపరిపాలన రావడం కోసం జనసేన పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆ పార్టీ అవనిగడ్డ మండల శాఖ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు కోరారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వరాహి బస్సు యాత్ర త్వరలో కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం విచ్చేయుచున్న సందర్భంగా సంఘీభావంగా ప్రచారం ప్రారంభించారు. జనంలోకి జనసేన పేరుతో ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం గురువారం ప్రారంభించారు. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్, ప్రసాద, నూకల లక్ష్మయ్య పాల్గొన్నారు.

శాకాంబరీదేవిగా బాలమ్మ దర్శనం

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలంలోని పలు గ్రామాలలో గురువారం తొలి ఏకాదశి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కూచిపూడి నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దేవాలయం భక్తులతో సందడిగా మారింది. అలంకరణను అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించగా కూచిపూడి వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వలివేటి లక్ష్మి బృందం ఈ అలంకారానికి సహకరించారు.

కోట ముత్యాలమ్మ రూ.10,116 విరాళం

ప్రజాశక్తి- ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట లో గల కోటముత్యాలమ్మ దేవస్థానం అభివృద్ది పనులనిమిత్తం విజయవాడ కు చెందిన రావి ప్రవీణ్ కుమార్ కుటుంబ సభ్యులు 10116 రూపాయలు విరాళం గా దేవాలయం ట్రస్టీ వేమూరి ప్రవీణ్కి గురువారం అందించారు. ఈకార్యక్రమంలో కొండపల్లి రామకష్ణ, కొండపల్లి వెంకటకష్ణ రావు రావి వసంతకుమార్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి ఘంటసాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు విజయవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ది అధికారి కేవి.సుబ్బారావు తెలియజేశారు. గురువారం ఘంటసాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంపై ఎండిఓ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వాలంటీర్లు ప్రతి గృహాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల ఉచిత సేవలు గురించి తెలియజేయాలన్నారు. 11 రకాల సేవలు అవసరమైన వారి వద్ద నుంచి అప్లికేషన్లు తీసుకొని సచివాలయంలో అందజేసి కూపన్ రేజ్ చేయాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేసి అర్హులైన లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించేలా కృషి చేయాలని తెలిపారు. అర్జీల సేకరణ తరువాత జులై 5వ తేదీన ఘంటసాలలో క్యాంపు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి, విఆర్ఓ గిరి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితురాలికి రెడ్‌క్రాస్ చేయూత

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండలం పుచ్చగడ్డలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన గొరిపర్తి వెంకటేశ్వరమ్మకు రెడ్ క్రాస్ సంస్థ చేయూతను అందించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం బాధితురాలికి సహాయం చేశారు. రెడ్ క్రాస్ జిల్లా సంస్థ సహకారంతో వంటపాత్రల కిట్, టార్పాలిన్ ను అందచేశారు. ఒంటరిగా ఉంటున్న వద్దురాలు ఇడ్లీలు విక్రయించుకుని జీవిస్తున్న విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ ప్రతినిధులు జీవనోపాధికి అవసరమైన ఇడ్లీ గిన్నె, బేసిన్, మినపగుళ్ళు, ఉప్పుడు రవ్వలను అందచేశారు. చల్లపల్లి తహసీల్దార్ కె.గోపాలకష్ణ బాధితురాలికి సరుకులు, వంటపాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, వైస్ ఛైర్మన్ పేరం మదుసూదనరెడ్డి, కోశాధికారి ఎండి.ఎకె.జిలానీ, ఆర్ఐ బి.కిరణ్, వీఆర్వోలు అమలేశ్వరరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మెరైన్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : మత్స్య పరిశ్రమ ప్రగతికి తీర ప్రాంత మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతికి రాష్ట్రస్థాయిలో మెరైన్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన అవనిగడ్డ మత్స్య శాఖ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటుచేసిన మత్స్యకారుల ఫెడరేషన్ మత్స్యకారుల కార్పొరేషన్ మత్స్యకారుల సంక్షేమాన్ని విశ్వరించిన నేపథ్యంలో ఆ రెండు సంస్థలను మెరైన్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డులో విలీనం చేయాలన్నారు. రాష్ట్రంలోని మత్స్యశాఖ అధికారులు జేబు సంస్థగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో మత్స్యకారుల సమగ్ర అభివద్ధికి డెవలప్మెంట్ బోర్డు రూ 1000 కోట్లతో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నాగాంజనేయులు డిమాండ్ చేశారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలని ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : కరెంటు చార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఈనెల 30వ తేదీన గన్నవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద జరిగే ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని కోరుతూ గురువారం గన్నవరంలో వామపక్ష నాయకులు కరపత్రాలు పంపిణీతో ప్రచారం చేశారు. కరెంటు చార్జీల బారాలు మోయలేకుండా ఉన్నా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరరావు, ముక్కామల ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ జోషి, కట్టేవరకు విజయరావు, శ్రీనివాసరెడ్డి, చాగంటిపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఘంటసాల : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమంగా పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన నిర్వహిస్తున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఘంటసాల మండల కేంద్రంలో గురువారం సిపిఎం నా యకులు వాకా రామచంద్రరావు సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా కరపత్రాలు పంపిణీ చేశారు.

గన్నవరంలో...

ఘంటసాలలో..

టిడిపిలో చేరిన కిషోర్, తదితరులు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామ సర్పంచ్ భర్త చప్పిడి సమీరా కిషోర్ బుధవారం రాత్రి టిడిపిలో చేరారు. వివరాల్లోకి వెళితే ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో పెదపారుపూడి గ్రామం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన చప్పిడి సమీరా కిషోర్ తన మద్దతు దారులతో స్థానిక అంబేద్కర్ విగ్రహ సెంటర్లో తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా, మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి ల ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు మండల, గ్రామ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవోదయకు అశ్వరావుపాలెం బాలిక ఎంపిక

ప్రజాశక్తి-అవనిగడ్డ : నవోదయ పాఠశాలలో ఆరో తరగతి లో చేరే దుకు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షల్లో అశ్వరావు పాలెంకు చెందిన పి స్కూల్ విద్యార్థిని ఇంకొల్లు దివ్య శ్రీ నూటికి 85 మార్కులు సాధించి నవోదయ కు ఎంపికైనట్లు పాఠశాల హెడ్ మాస్టర్ ఆర్ రవి కిరణ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆ విద్యార్థిని నవోదయకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దివ్యశ్రీని అభినందించారు.

ఇంటిపై నిర్లక్ష్యంగా ఉన్న విద్యుత్ తీగలు

విద్యుత్తు తీగలు తగిలి కార్మికుడు మృతి

ప్రజాశక్తి-గుడివాడ : జగనన్న కాలనీలో విద్యుత్తు తీగలు తగిలి కాంక్రీటు పని చేసే కార్మికుడు మతి చెందిన సంఘటన ఇది. గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు గ్రామానికి చెందిన వేముల మురళీ(17) గురువారం మల్లాయపాలెంలోని జగనన్న కాలనీలో టిడ్కో గృహాల పక్కన ఉన్న బెజవాడ అయ్యప్ప ఇల్లు నిర్మాణం నిమిత్తం కాంక్రీటు పని చేయడానికి వెళ్ళాడు. ఈ క్రమంలో స్లాబ్ నిర్మాణం చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు నిర్మాణానికి పక్కనే ఉన్న విద్యుత్ తీగలు తగిలి కరెంటు షాక్ తో మతి చెందాడు. మతదేహాన్ని గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి టి లక్ష్మణరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రేపానికొండలు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని వెంటనే విద్యుత్తు అధికారులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపతల ఏడుకొండలు, చల్ల దుర్గాప్రసాద్, తలారి విజయ్, టి.వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పది మంది జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల పోలీసు స్టేషన్ పరిధిలోని శ్రీకాకుళంలో కరకట్ట దిగువున పేకాట ఆడు తున్నట్లు ఎస్ఐ శ్రీని వాసుకు అందిన విశ్వస నీయ సమా చారంతో పోలీసు సిబ్బందితో కలిసి గురువారం మెరుపు దాడి చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసు మాట్లాడుతూ చల్లపల్లి సీఐ బీబీ రవికుమార్ పర్యవేక్షణలో జరిగిన ఈ దాడిలో 10 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేయడంతో పాటు 9సెల్ ఫోన్లు, రూ.15,090ల నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఘంటసాల పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట, కోడిపందాలు, జూదాలు, చిత్తులాటలు, ఆడేవారి పై కఠిన చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాసు హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మండల ప్రజలను ఎస్సై కోరారు.

అన్నపూర్ణమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

అన్నపూర్ణమ్మ మృతికి సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ: జనసేన కృష్ణా జిల్లా అధికార ప్రతినిధి న్యాయవాది రాయపూడి వేణు గోపాల్ తల్లి అన్నపూర్ణమ్మ ఇటీవల మృతి చెందారు. దీనితో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ గురువారం వేణుగోపాల్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు. అన్నపూర్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చివరి భూములకు సాగునీరందేనా?

మరమ్మతులకు నోచని సాగర్ కాల్వలు

చెరువుకొమ్ముపాలెం వద్ద ఎండిపోయిన సాగర్ కాలువ

ప్రజాశక్తి-నందిగామ: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా సాగర్ కాలువలు మరమ్మతులకు నోచుకోకపోవటంతో సాగునీరు అందటం లేదు. పంటలు పండించే కీలక సమయంలోనే సాగర్ కాలవలు నీరు లేక పంటలకు సాగునీరు లేదు. నందిగామ సమీపంలో కంచల మేజరు కాలవ ఆక్రమణకు గురైంది. కంచల గ్రామం నీరు సరాఫరా కావటం లేదు. పదేళ్లుగా ఈ సమస్య ఉన్న కాలవలు మరమ్మత్తులు చేయటం లేదు. ఈ ఏడాది మిర్చి, పత్తి పంటలకు సాగునీరు అందక దిగుబడులు తగ్గుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు గురై నీరు సరాఫరా కాని పరిస్థితి నెలకొంది. ఐడిసి, ఎన్‌ఎస్‌పి అధికారుల తీరుతో సాగు నీరందక రైతులు నష్టపోతున్నారు.

ఎన్‌ఎస్‌పి కాలవల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకకపోవటంతో సాగర్ కాలవలు అధ్వాన్నంగా ఉన్నాయి. పదేళ్ల కిందట చేసిన అభివృద్ధి తప్ప తర్వాత ఏలాంటి మరమ్మతులు చేపట్టలేదు. ఫలితంగా ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందని దుస్థితి నెలకొంది. ఎన్‌ఎస్‌ఎపి ఎడమ కాలవ పరిధిలోని డివిఆర్ బ్రాంచి కాలవ నుండి నందిగామ, చందర్లపాడు మండలాలకు సాగు నీరు సరాఫరా అవుతుంది. ఏటూరు, కంచల మేజరు కాలవల పరిధిలో 35 వేల ఎకరాలు ఆయకట్టు ఉంది. ఆయకట్టు పరిధిలో రైతులు పత్తి,మిర్చి, పసుపు,మొక్కజొన్న తదితర పంటలు సాగు చేస్తున్నారు. కాలవల కట్టలపై కంప చెట్లు పెరిగాయి. పలు చోట్ల డ్రాపులు, తూములు పగిలిపోయాయి. వీటికి మరమ్మత్తులు లేక సాగునీరు సరాఫరా లేదు. రెవెన్యూ శాఖ అధికారులు నీటి శిస్తు వసూళ్లు చేస్తున్నారు. వచ్చిన ఆదాయం ఇరిగేషన్ శాఖకు వెళ్లతుంది. ఈ నిధులతో కాలవల మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. నీటి శిస్తు ఆదాయం తమకు ఇవ్వలేదని ఇరిగేషన్ శాఖ అధికారులు అంటున్నారు. సాగర్ కాలవల మరమ్మత్తులకు రూ.45 లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపించినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయటం లేదు. నిధులు మంజూరు కాలవల మరమ్మత్తులు ప్రశ్నార్థకంగా మారింది. ఎన్‌ఎస్‌పి నందిగామ డిఇఇ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కంచల, ఏటూరు మేజరు కాలువల మరమ్మతులకు రూ.45 లక్షలు మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. నిధులు లేకపోవటం వల్ల కంప చెట్లు తొలగించలేదు. నిధులు రాగానే మరమ్మతులు చేపడతామని చెప్పారు.

దుర్గమ్మకు సారె సమర్పణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గమ్మకు ఆషాడ సారెను ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులతో పాటు పాలకమండలి సభ్యులు అందరూ కలిసి గురువారం సారెను సమర్పించారు. దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు సభ్యులు, శాసనమండలి సభ్యులు టి. కల్పలత రెడ్డి మరియు పి.సునీత బందం, జై దుర్గా భవానీ భజన మండలి (350 మంది), విజయవాడ నుండి అల్లరి పిల్లలు వారి బందం 200 మంది, పద్మ గారి బందం 150 మంది, డి. సారధి గారి బందం (100 మంది), నంది గారి బందం (100 మంది), సింగ్ నగర్ నుండి సాయి బందం 85 మంది మరియు ఇతర బందాలకు చెందిన మొత్తం 1600 మంది పైగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించుటకు విచ్చేశారు. ఆలయ అధికారులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు.

వెండి తాపడానికి విరాళం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ అంకమ్మ అమ్మవారి వెండి తాపడం నిమిత్తం నందిగామ పట్టణానికి చెందిన గింజుపల్లి రమేష్ ప్రేమలత దంపతులు పదివేల రూపాయలు విరాళాన్ని ఆలయ చైర్మన్ ఇంజ చెన్నకేశవరావుకు అందజేశారు. అనంతరం దాతలకు అమ్మవారి స్వామివారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

'పేదల కోసం పోరాడిన హనుమంతరావు'

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలోని కొండిశెట్టి వారి వీధిలో చిమటా హనుమంతరావు సంతాప సభ గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం.మహేష్ మాట్లాడుతూ వృత్తిరీత్యా టైలర్‌గా పనిచేస్తూ సిపిఎం కొండపల్లి గ్రామ కార్యదర్శిగా సేవలందించారని అన్నారు. విటిపియస్‌లో అనేక సమస్యలపై పోరాడారని, పేదలకు ఇళ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వరరావు, సిపిఎం కొండపల్లి శాఖ కార్యదర్శి చింతాల శివ, నాయకులు మల్లెల సాంబశివరావు, బాడిశ వెంకటేశ్వరరావు, ఎన్.ప్రకాష్, కె.కోటేశ్వరరావు, బేబీ సరోజిని, ఎల్.పార్వతి, పి.నవీన, కొండపల్లి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ ప్రెసిడెంట్ ఆకుల నాగ మల్వేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎన్.బాబ్జీ, పెట్ల కామేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు పాల్గొన్నారు.

వైసిపిని గద్దె దించండి : సౌమ్య

ప్రజాశక్తి- నందిగామ: నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం కరెంటు చార్జీలను ఎనిమిది సార్లు పెంచిందని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. పెద్దవరం గ్రామంలో గురువారం గ్రామస్తులు, మహిళలు మరియు తెదేపా శ్రేణులతో కలిసి భవిష్యత్తు - గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం కరెంటు చార్జీలను ఎనిమిది సార్లు పెంచిందని తెలిపారు. వాటితోపాటు ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచిందని తెలిపారు. ఏటా ఇంటి పన్నులు పెంచడంతోపాటు చెత్త పై కూడా పన్ను విధించారని ఆరోపించారు. వైసీపీ పాలనలో సామాన్యులు సంతోషంగా బతికే పరిస్థితి లేదన్నారు. దౌర్జన్య పాలన సాగిస్తున్న నేతలను ప్రశ్నిస్తే కేసులుపెట్టడం, భయపెట్టడం పరిపాటిగా మారిందని తెలిపారు. ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, జమల్లమూడి విష్ణు, పెమ్మసాని శ్రీనివాసరావు, ఉమ్మినేని విక్రం, గరిమిడి సురేష్, సీతారామయ్య,మార్తి లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

'పాపులర్ షూమార్ట్' మందులు అందజేత

ప్రజాశక్తి-విజయవాడ : డాక్టర్స్ డే సందర్భంగా జూలై 1వ తేదీన సింగ్‌నగర్‌లో ప్రజాశక్తి ఆధ్వర్యాన నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరానికి పాపులర్ షూమార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు లక్ష రూపాయల విలువైన మందులను వితరణగా అందజేశారు. వీటిలో షుగర్, బిపి, జ్వరం, గుండె, నరాలు, చిన్న పిల్లలకు సంబంధించిన మందులు ఉన్నాయి. పాపులర్ షూమార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేతలు చుక్కపల్లి సాత్విక్, చుక్కపల్లి సంకేత్ ఇచ్చిన మందులను ఆ సంస్థ మేనేజర్, పిఆర్‌ఒ పి.వెంకటేశ్వరరావు చేతుల మీదుగా గురువారం ప్రజాశక్తి సిబ్బందికి అందజేశారు. గత పదేళ్ళుగా ప్రజాశక్తి నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలకు తమ వంతుగా సాయం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

మందులు అందిస్తున్న పి.వెంకటేశ్వరరావు

బాలుడి కిడ్నాప్ కేసును చేధించిన పోలీసులు

ప్రజాశక్తి-భవానీపురం

నాలుగేళ్ల బాలుడి కిడ్నాప్ చేసిన కేసులో నిందితులను కేవలం గంటల వ్యవధిలో పోలీసులు అవుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించి భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో వెస్ట్ ఏసిపి కె.హనుమంతరావు, సిఐ సలాం గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి హనుమంతరావు మాట్లాడుతూ భవానీపురం పరిధిలో ఉంటున్న గోపీకృష్ణ, రమాదేవి కుమారుడు బుధవారం బయట ఆడుకుంటుండగా కిడ్నాప్‌కు గురయ్యాడు. రమాదేవి చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లేకపోవటంతో కుటుంబ సభ్యులు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో బాలుడిని కిడ్నాప్ చేసినట్లు ఏసిపి తెలిపారు. దేవేంద్ర అతనితో పాటు వచ్చిన వారు బాబుని కిడ్నాప్ చేశారని, రూ.50 లక్షల నగదు ఇస్తే విడుదల చేస్తామని, లేకపోతే చంపేస్తామని ఫోన్‌లో బెదిరించినట్లు తెలిపారు. బుధవారం రాత్రి సమయంలో గూడూరులోని తుమ్మలపాలెం వద్ద నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎన్ఆర్ఐ గొలగాని రవికృష్ణ ఆధ్వర్యంలో గొలగాని ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద మహిళలకు తోపుడు బండ్లు పంపిణీ, అన్నదానం గురువారం జరిగింది. నెహ్రూ బొమ్మ సెంటర్ కొత్తపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి గుడి ఆవరణలో రవికష్ణ తల్లి గొలగాని లక్ష్మీ దుర్గాంబ 82వ జయంతి సందర్భంగా పేదలకు ఉచితంగా తోపుడు బండ్లు పంపిణీ చేశారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మాట్లాడుతూ గొలగాని రవి కష్ణ ఎక్కడో విదేశాల్లో ఉండి విజయవాడలోని అనేక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నార. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్డూరి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్, పొట్నూరి చక్రధర్, దుక్కా వేణు, నమ్మి అప్పారావు, నమ్మి భాను, మురిపాల దుర్గారావు, దేవర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ప్రజాశక్తి-భవానీపురం

భవానీపురం పరిధిలోని 11 కె.వి. హైవె ఫీడర్ లైన్ల మరమత్తులలో భాగంగా క్రింద తెలియపరచిన ప్రాంతాలలో ఈనెల 30వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు భవానీపురంలోని వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్, హైవే రోడ్, వెంకటేశ్వర ఫౌండ్రి, దర్గా ఔట్ ఏజెన్సీ మరియు మీరా సాహెబ్ రోడ్ వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి.సుధాకర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఏకలవ్యుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: పట్టుదల ఏకాగ్రతతో సాధన చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించిన ఏకలవ్యుడిని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని చేపల మార్కెట్ వద్ద గురువారం ఏకలవ్యుని జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ఎరుకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుంభా రాంబాబు అధ్యక్షతన ఏకలవ్యుని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ సిఎం జగన్ గిరిజనుల సంక్షేమానికి పలు అభివద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రైబ్ ఫెడరేషన్ అధ్యక్షులు మానుపాటి నవీన్, వైసిపి స్టేట్ జనరల్ సెక్రెటరీ మేడా రమేష్, ఆవుల ప్రవీణ్‌కుమార్, హైకోర్టు న్యాయవాది వై.వినయ్‌కుమార్ తంబి, ఎ.సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీ ఎస్‌టి కాలనీలో ఏకలవ్య జయంతి రాగాల నాని ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అక్కల రామ్మోహన్‌రావు(గాంధీ) మాట్లాడుతూ ఏకలవీరుడు గొప్పతనం గురించి ఆయన జీవనశైలి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి సురేష్‌కుమార్, ఎర్రంశెట్టి నాని, యతిరాజులు, ప్రవీణ్, రామాంజనేయులు, నాగబాబు పాల్గొన్నారు. కొండపల్లి పురపాలక టిడిపి ఎస్‌టి సెల్ ఆధ్వర్యంలో బికాలనీ కూడలి వద్ద టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య ఏకలవ్యుని విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జువా రామకృష్ణ, మండల టిడిపి రామినేని రాజశేఖర్, చుట్టుకుదురు శ్రీనివాసరావు, చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తహశీల్దార్

'జగనన్న సురక్ష'ను విజయవంతం చేయాలి

పెనమలూరు : జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపిడిఒ, తహశీల్దార్ కోరారు. మంతెన, తెన్నేరు సచివాలయాల్లో జగనన్న సురక్షపై గురువారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, వార్డుల్లో వాలంటీర్ల సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోందన్నారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తిస్థాయిలో ఒకేసారి సర్వే చేయాలన్నారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు ప్రజల వద్ద అందుబాటులో ఉన్న డాక్యుమెంట్లను సిద్ధంగా ఉంచుకోవాలని ముందుగా ప్రచారం చేయాలన్నారు. వాలంటీర్ల సర్వే పూర్తికాగానే తక్షణమే సచివాలయంలో టోకెన్లు జనరేట్ చేయడంతో పాటు సేవల అభ్యర్థనలను నమోదు చేయాలన్నారు. ప్రజలకు కావాల్సిన వివిధ రకాల ధృవపత్రాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. గ్రామ సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుడు వేణు మృతి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లి శివారు వివిఎన్ పురం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు కత్రోజ వేణు (50) గుండెపోటుతో బుధవారం మరణించాడు. భవన

వేణు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బడుగు మరియదాసు, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మచారి, సిఐటియు నాయకులు మిరప నాగేశ్వరరావు తదితరులు వేణు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం క్లెయిమ్ కింద రూ.80 వేలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వేణుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సాయంత్రం గ్రామంలో అంతిమయాత్ర నిర్వహించి శ్మశాన వాటికలో వేణు భౌతిక కాయానికి అంత్యక్రియలు నిర్వహించారు.

పేదలకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు

సేవా కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ముందంజలో ఉంటుందని లయన్స్ క్లబ్ జిల్లా 316డి గవర్నర్ శాంతి అన్నారు. గవర్నర్ అధికార పర్యటనలో భాగంగా ఉయ్యూరు లయన్స్ క్లబ్‌ను సందర్శించారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు సత్యకిషోర్ చేస్తున్న సేవాకార్యక్రమాలను పరిశీలించి అభినందించారు. అనంతరం పేదలకు బియ్యం అందజేశారు. కార్యదర్శి నల్లా శ్రీనివాస్, కోశాధికారి వూర కిషోర్, పాస్ట్ ప్రెసిడెంట్ నూకల సాంబశివరావు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీచేస్తున్న క్లబ్ ప్రతినిధులు

ముస్లిముల సంక్షేమానికి ప్రాధాన్యత : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్)

ముస్లిముల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందనీ, వారి సంక్షేమానికి నిరంతరం కృషిచేస్తోందని గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో బక్రీదు పండుగ రోజున ఈద్గా ప్రార్థనా మైదానం వద్ద నూతనంగా నిర్మించిన వంతెనను ఆయన గురువారం

వంతెనను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

ప్రారంభించారు. అనంతరం మత పెద్దలు, ముస్లిము సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే వంశీ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్, బక్రీదుతో పాటు విశేష పండుగ దినాల్లో ముస్లింలు ప్రార్థనలు చేసుకునే ఈద్గా మైదానానికి వెళ్లాలంటే కాల్వ దాటి వెళ్లాల్సిన పరిస్థితి. గత కొన్నేళ్లుగా కాల్వ దాటి ఈద్గాకు వెళ్లాలంటే ముస్లిం సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన తన సొంత నిధులు సాయం చేశారు. మొత్తం రూ.3 లక్షలతో అతి తక్కువ సమయంలోనే వంతెన నిర్మాణం పూర్తి చేశారు. బక్రీద్ పండుగ వేళ ముస్లిం సోదరులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే వంతెన ప్రారంభించటం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముస్లింల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ కాలీషా, షేక్ అలీ, షేక్ రియాజ్ బాషా, ఇంద్రీష్, ఇమాంసా, సైదులు, షేక్ చిన్న కాలీషా పలువురు మత పెద్ద, ముస్లిం నాయకులు వైసిపి మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి అవిర్నేని శేషగిరి, ఎంపిపి వై.నగేష్ జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవెల్లి గంగాభావాని, సర్పంచ్ పిల్లా అనిత రామారావు, గ్రామ వైసిపి కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, జిల్లా కార్యదర్శి కోడేబోయిన బాబీ, అత్మూరి బాలాజీ, పిఎసిసిఎస్ ఛైర్ పర్సన్ అల్లాడి థెరిస్సా, ఎంపిటిసి దూసరి నిర్మల, జిల్లా మహిళ కార్యదర్శి రాయి శివపార్వతి, మండల ఎస్సీ సెల్ నాయకులు తొమ్మండ్ర రమేష్, మోర్ల అంజనేయులు, గండి చిన్నారావు, వేము శిలువరాజు, కాటమాల పండు, చాంద్ర బుజ్జి, రాయ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుదారుకు పత్రాలను అందజేస్తున్న మలెంపాటి రమేష్‌బాబు, నరసింహారావు తదితరులు

మార్కెట్లోకి హోండా షైన్ 100 సిసి వాహనం

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ పట్టణం పామర్రు రోడ్డులో పృధ్వీ మోటార్ సైకిల్స్ వారి హోండా షైన్ 100 సిసి వాహనం గురువారం మార్కెట్లోకి విడుదల చేశారు. అతిథులుగా పృధ్వీ హోండా ఛైర్మన్ మలెంపాటి రమేష్‌బాబు, జనరల్ మేనేజర్ ఎం.నరసింహారావు, జోనల్ మేనేజర్ సేల్స్ శరద్ ఉండే, జోనల్ మేనేజర్ సర్వీస్ రాహుల్‌కుమార్, ఏరియా సేల్స్ మేనేజర్ మంజునాథ్ పాటిల్, ఏరియా మేనేజర్ సర్వీస్ హర్షరెడ్డి, హోండా బిజినెస్ సపోర్ట్ నరేంద్ర పూనియా తదితరులు పాల్గొన్నారు. షైన్ 100 సిసి వాహనం కీను కస్టమర్ దూసి విద్యాధర్, జి.కృష్ణంరాజులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

పాదర్ లూయిస్‌రాజు సిల్వర్ జూబ్లీ వేడుకలు

పూజల్లో పాల్గొన్న పాదర్లు

గుడివాడ : ప్రజలకు సన్మార్గమైన బోధనలను అందించి వారికి సేవ చేయుటమే గురువుల బాధ్యత అని విజయవాడ మేత్రాసన పాదర్లు అన్నారు. గురువారం స్థానిక పామర్రు రోడ్డులోని గుడ్‌మెన్‌పేటలోని అవిలాపూరి చిన్నతెర్జెమ్మ దేవాలయంలో (ఆర్‌సిఎం-2) చర్చి విచారణ గురువు పాదర్ మందపాటి లూయిస్‌రాజు సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాదర్ లూయిస్‌రాజుకు సిల్వర్‌జూబ్లీ శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం పాదర్ లూయిస్‌రాజ్‌ను గురువులు, మత కన్యలు, కౌన్సిల్ సభ్యులు, మరియదళ సభ్యులు, ఉపదేశకులు, యూత్‌సభ్యులు, సంఘ పెద్దలు, క్రైస్తవ విశ్వాసులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

టిడిపి సానుభూతిపరులకు పాలకేంద్రం పగ్గాలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

తోట్లవల్లూరు మండలంలోని గరికపర్రు పాల కేంద్రం అధ్యక్ష పదవి టిడిపి సానుభూతిపరులకు దక్కింది. గురువారం పాలకేంద్రం అధ్యక్షులుగా మరీదు కొండమ్మను డైరెక్టర్లు ఎన్నుకున్నారు. గతంలో ఈ పాలకేంద్రం అధ్యక్ష పదవికి టిడిపి,

మరీదును కొండమ్మను అభినందిస్తున్న డైరెక్టర్లు

వైసిపి మధ్య హోరాహోరీ పోటీ జరిగింది. వైసీపీ సానుభూతిపరులు ముసిబోయిన వెంకట రాజేశ్వరిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఇటీవల ఆమె రాజీనామా చేయడంతో డైరెక్టర్లంతా కలిసి మరీదు కొండమ్మను అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా సూరపనేని జయరామ్, సూరపనేని వెంకటేశ్వరరావు, కాసరనేని వెంకటేశ్వరరావు, బచ్చుల శివ నాగ చింతయ్య, బచ్చుల కోటేశ్వరమ్మ, మైనేని తారాచంద్, వీరంకి ఆదిశేషు, నడకుదురు జగపతి, మరీదు సాంబశివరావులు ఉన్నారు. గ్రామ సర్పంచి వీరంకి రమాదేవి, ఎంపిటిసి నర్రా వెంకట అప్పారావు, మాజీ వైస్ ఎంపిపి వీరంకి వరహాలురావు, ఎస్సీ కృష్ణారావు, గోళ్ళ శివ తదితర పాల కేంద్రం సభ్యులు రైతులు సమక్షంలో అధ్యక్షులు, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు.

'స్థలాన్ని మేమే అమ్మేశాం'

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం కేసరపల్లిలో స్థల వివాదం కొత్త మలుపు తిరిగింది. స్థలం యజమాని నేరుసు వెంకటేశ్వరరావు, ఆయన కుమార్తెలు నిర్మల, జ్యోత్స్నలు తమ ఆర్థిక అవసరాల కోసం స్థలం తో పాటు అందులోని రేకుల షెడ్డును పొట్లూరి బసవరావుకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేశామని తెలిపారు. గురువారం గ్రామంలో విలేకరులతో వారు మాట్లాడారు. దుర్గా కల్యాణి తనకు చెందిన స్థలాన్ని రేకుల షెడ్డును అక్రమంగా ఆక్రమించారని చెప్పిన మాటల్లో నిజం లేదన్నారు. ఆమె తన భర్తతో కలిసి దొంగ పత్రాలు తయారు చేసి అమ్మేసిన స్థలాన్ని లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. స్థలాన్ని ఆక్రమించాల్సిన అవసరం మాజీ ఎంపిపి పొట్లూరి బసవరావుకు లేదన్నారు. తాము అమ్మబట్టే ఆయన కొనుగోలు చేశారన్నారు. పల్లపోతు దుర్గాకల్యాణి ఒక పథకం ప్రకారం బసవరావుపై ఆరోపణలు చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. తమ స్థలాన్ని బసవరావు కబ్జా చేశారంటూ బుధవారం ఆందోళన చేపట్టిన పల్లపోతు దుర్గాకల్యాణి, ఆమె భర్త గంగరాజు విషయం అందరికీ తెలుసునన్నారు. అయితే 2013లోనే బసవరావ వద్ద డబ్బులు తీసుకుని తాము అగ్రిమెంట్ రాశామని, 2022లో 94 గజాల స్థలాన్ని అందులో రేకుల షెడ్డును రిజిస్ట్రేషన్ చేశామని వివరించారు. ఇందులో ఎలాంటి దొంగ రిజిస్ట్రేషన్లు లేవని, కళ్యాణి చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలని వెంకటేశ్వరరావు కన్నీటి పర్యంతమవుతూ చెప్పారు. వాస్తవానికి గంగరాజు దంపతులే నకిలీ పత్రాలు సృష్టించి తమ స్థలం అని గతకొంత కాలంగా బసవరావును వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాలను పోలీసుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

స్థలం విక్రయించిన పత్రాలను చూపుతున్న ప్రతినిధులు

జర్మనీలో స్టాఫ్ నర్సులుగా అవకాశం

నేటితో రిజిస్ట్రేషన్ గడువు పూర్తి

ప్రజాశక్తి - విజయవాడ

బిఎస్‌సి నర్సింగ్ కోర్స్ పూర్తి చేసిన వారికి జర్మనీలో స్టాఫ్ నర్సులుగా అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి)- టిపికెటి ఇంటర్నేషనల్- ఆంధ్రప్రదేశ్ నాన్-రెసిడెంట్ తెలుగు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన వారికి జర్మనీలో స్టాఫ్ నర్సులుగా అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు కలిగి ఉండి కనీసం 2 సంవత్సరాలు సాధారణ ఆసుపత్రులలో పనిచేసిన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. జర్మన్ భాష నేర్చుకునేందుకు ఆసక్తితోపాటు జర్మనీలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులకు కెఎల్ విశ్వవిద్యాలయంలో జర్మన్ భాష శిక్షణకు ఉచిత ఆన్లైన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బి1 స్థాయి ఉత్తీర్ణత సాధించిన తర్వాత, జర్మనీలో పని చేయడానికి ఆఫర్ లెటర్ ఇస్తామని తెలిపారు. అభ్యర్థులకు జర్మనీ ప్రయాణం కోసం విమాన ఛార్జీలను ప్రభుత్వం సమకూరుస్తుందని తెలిపారు. మొదటి 6 నెలలపాటు ఆహారం, వసతి ఉచితమని, నెలకు వేతనం వెయ్యి యూరోలు (భారతీయ కరెన్సీ రూ. 89 వేలు), అనంతరం ఆరు నెలల పాటు జర్మనీలో బి2 సర్టిఫికేషన్ కోసం శిక్షణ ఇస్తారని తెలిపారు. బి2 పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు దాదాపు 2,500 యూరోల వేతనం పొందవచ్చని తెలిపారు. ఈనెల 30 తేదీ రిజిస్ట్రేషన్‌కు గడువుగా నిర్ణయించామని, www.apssdc.in/home/ onlineprogramregistration లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఆసక్తిగల అభ్యర్థులు సర్టిఫికేట్ రెజ్యూమ్‌ను helpline@apssdc.in మెయిల్ ఐడి లేదా కాల్ సెంటర్: 9988853335 నంబరుకు పంపాలని కోరారు.

పట్టుదలతో నేర్చుకోండి...ఉన్నత స్థానానికి చేరండి

రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు ఎం కృష్ణప్రభు

ప్రజాశక్తి - విజయవాడ

నగరంలోని ఎంబి.విజ్ఞాన కేంద్రంలో రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్, ఎంబివికె సంయుక్తంగా చేపట్టిన టైలరింగ్ 9వ బ్యాచ్ శిక్షణను గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ అధ్యక్షులు ఎం.కృష్ణప్రభు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కుటుంబాలు గడవాలంటే పురుషులతోపాటు మహిళలు కూడా ఆర్థిక సంపాదనలో భాగం పంచుకోక తప్పనిస్థితి ఏర్పడిందన్నారు. టైలరింగ్ శిక్షణ సంపూర్ణం కాదని, మొదటి మెట్టు మాత్రమేనని, ఈ మెట్టును ఆధారంగా చేసుకుని సొంత కృషితో ఉన్నతస్థానానికి చేరాలని ఆకాంక్షించారు. మహిళలు, ఆడపిల్లల అభ్యున్నతికి రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే ఎంబివికెలో జరుగుతున్న నిరంతర టైలరింగ్ శిక్షణా కేంద్రానికి ఐదు కుట్టుమిషన్లు అందించామని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ వైస్ ప్రెసిడెంట్ బి రామ్మోహనరెడ్డి మాట్లాడుతూ టైలరింగ్ నేర్చుకుంటున్న వారు ఇంతటితో ఆగిపోకుండా నిరంతరం నైపుణ్యాన్ని పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. మారుతున్న ఫ్యాషన్లకు అనుగుణంగా స్కిల్స్ పెరగాలన్నారు. ఎంబివికె మహిళా శిక్షణా విభాగం బాధ్యులు పి.విజయ మాట్లాడుతూ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎం.కృష్ణ ప్రభు

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధి కల్పనకు ఎంబివికె వివిధ రకాల శిక్షణా కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇప్పటికే ఎంబ్రాయిడరీ, టైలరింగ్, బ్యూటీషియన్ వంటి కోర్సుల్లో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. ఈశిక్షణలకు సహకరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్‌టౌన్ విజయవాడ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంబివికె కార్యక్రమాల కమిటీ కన్వీనర్ యువి.రామరాజు, టైలరింగ్ టీచర్ గాయత్రి పాల్గొన్నారు.

10 నుండి ఎంబివికెలో

బ్యూటీషియన్ కోర్సు శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ

మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ మిడ్ఆన్ సంయుక్తంగా మహిళల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించే ఉద్దేశంతో జూలై 10వ తేదీ నుండి "బ్యూటీషియన్ కోర్సు" శిక్షణ ప్రారంభిస్తున్నట్లు ఎంబివికె మహిళా విభాగం బాధ్యులు పి.విజయ ఒక ప్రకటనలో తెలిపారు. 3 నెలల పాటు ప్రతిరోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు త్రెడ్డింగ్, వాక్సింగ్, హెయిర్కట్, పెడిక్యూర్, మానిక్యూర్, ఫేసియల్స్ అంశాల్లో శిక్షణ ఇస్తామని తెలిపారు. గత ఏడాది బ్యూటీషియన్ కోర్సు మొదటి బ్యాచ్ శిక్షణను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేశారు. బ్యూటీషియన్ కోర్సులో అనుభవజ్ఞులైన వారితో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమయ్యే బ్యూటీషియన్ కోర్సు శిక్షణ పట్ల ఆశక్తి గలవారు జూలై 8వ తేదీలోపు తమ పేర్లను విజయవాడ గవర్నరు పేట రాఘవయ్య పార్కు వద్ద గల తమ కార్యాలయంలోగానీ, 0866 2578044, 9490098021 నెంబర్లలోగానీ సంప్రదించాలని కోరారు.

1న మర్సకట్ల ప్రభాకరరావు సంతాప సభ

విస్సన్నపేట

సిపిఎం నాయకులు మర్సకట్ల ప్రభాకర్ రావు సంతాప సభ జూలై ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు విసన్నపేట బస్టాండ్ ఎదురుగా ఉన్న కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యాలయంలో జరుగుతుంది. సిపిఎం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల మండల కమిటీల ఆధ్వర్యాన జరిగే ఈసంతాప సభను విజయవంతం చేయాలని ఆయా సంఘాల నేతలు కోరారు.

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా విజయరాఘవన్

ప్రజాశక్తి - విజయవాడ

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పుట్టు విజయరాఘవన్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం విజయవాడ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో విజయ రాఘవన్‌కు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చప్పిడి కష్ణమోహన్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంగళరావు మాట్లాడుతూ సంఘ నిర్మాణాన్ని పటిష్ఠం చేసేందుకు శక్తివంచన లేకుండా కషి చేయాలని కోరారు.

విజయరాఘవన్‌కు నియామకపత్రం అందిస్తున్న లాకా, కృష్ణమోహన్

మొదటి పేజీ తరువాయి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.సిహెచ్.శ్రీనివాస్

45 శాతం ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ

అంచల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అదనపు సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఉద్యోగులను సమస్యల సుడిగుండంలోకి నెట్టివేయడం సహేతుకం కాదన్నారు. తక్షణమే 45 శాతం ఫిట్‌మెంట్‌తో ఉద్యోగులందరికీ వేతన సవరణ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనియన్ రీజనల్ కార్యదర్శి జి.కనకలింగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులపై రోజురోజుకు పనిభారం పెరిగిపోతోందన్నారు. పనిభారంతో అనేక మంది ఉద్యోగులు మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణాలో వేతన సవరణ జరిగి ఉద్యోగులంతా కొత్త వేతనాలు తీసుకుంటుంటే మన రాష్ట్రంలో 1వ తేదీన వేతనాల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. పాత పెన్షన్ విధానం అమలు (ఇపిఎఫ్ నుండి జిపిఎఫ్) అపరిమిత వైద్య సౌకర్యాలు, పెండింగ్ డిఏలు, కాంట్రాక్టు కార్మికుల క్రమబద్ధీకరణ సమస్యలు పరిష్కారం కాలేదన్నారున. జెఎల్ఎం గ్రేడ్-2 లందరికీ 2022 వేతన సవరణ వర్తింపచేయాలన్నారు. ఈసమావేశంలో రీజనల్ నాయకులు అనిల్ కుమార్, అంజయ్య, కోటేశ్వరరావు, భాస్కరరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డవలప్‌మెంట్ ఛార్జీల పేరుతో బాదుడు

అదనంగా మరో రూ.400 విధిస్తున్నారు. వీటిల్లో సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, ఎల్‌టి అప్లికేషన్ రుసుం రూ.100, సూపర్‌విజయ్ ఛార్జీలు రూ.100 వరకు ఉంటున్నాయి. మరోవైపు నోటీసులు జారీ చేసిన తర్వాత ఖాతాదారులు బిల్లు చెల్లించేందుకు అధికారులు గడువు కూడా విధిస్తున్నారు. నెల రోజుల వరకు అవకాశం ఇస్తున్నారు. ఈ గడువులోగా జరిమానా మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ నిర్ణీత గడువులోగా బిల్లు చెల్లించడంలో వినియోగదారులు విఫలమైతే ఆయా కస్టమర్ విద్యుత్ కనెక్షన్లను కట్ చేయాలని ఆదేశిస్తున్నారు. అయితే కనెక్షన్లు కట్ చేసేంత పరిస్థితులు రావడం లేదని, కరెంట్ నిత్యవసరమైనందున సకాలంలోనే చెల్లించేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. మరోవైపు డేటా ప్రకారమే అదనపు లోడ్ ఛార్జీలు విధిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఒక కిలోవాట్ కాంట్రాక్ట్ లోడ్‌కు మించి విద్యుత్ వినియోగిస్తున్న వారిపై మాత్రమే జరిమానాలు విధిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఎట్టకేలకు కదలిక

పొక్లెయినర్‌తో కొండవీటి వాగులో తూటికాడ తొలగింపు

ప్రజాశక్తి - తాడేపల్లి

గత నాలుగేళ్లుగా మరమ్మతులకు నోచని కొండవీటి వాగులో తూటికాడ తొలగింపు పనులు ఎట్టకేలకు గురువారం ప్రారంభం అయ్యాయి. వాగులో పెద్దఎత్తున తూటికాడ, గుర్రపుడెక్క పేరుకుని వాగు ఆనవాళ్లే కనిపించకుండా పోయాయి. రైతు సంఘంతోపాటు వివిధ రాజకీయ పార్టీలు పలుమార్లు అధికారులను డిమాండ్ చేశారు. అందులో భాగంగా మొదలైన తూటికాడ పనులు వాగు మొత్తం శుభ్రం చేస్తారా? పరిమితంగానే చేస్తారా? అనేది అధికారుల నుండి స్పష్టత కొరవడింది. వాగు మొత్తం శుభ్రం చేసి సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు కోరారు.

మహారాజశ్రీ నందిగామ అదనపు జూనియర్ సివిల్ జడ్డి వారి కోర్టులో
IA 88/2022 in OS 187/2022
Between:
ఉప్పులూరి జవహర్‌బాబు
పిటిషనర్/వాది
Vs
1. వడ్డెల్లి లక్ష్మీనారాయణ
2. శ్రీమతి శ్రీరాంరమాదేవి
రెస్పాండెంట్స్ ప్రతివాదులు
పై నెంబరు IA పిటిషన్‌లో నందు పిటిషనర్ పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసుకొనగా ఒకటవ రెస్పాండెంట్ అయిన వడ్డెల్లి లక్ష్మీనారాయణ నోటీసు తీసుకోనందున ఒకటవ రెస్పాండెంట్‌కి నోటీసులు అమలు చేయునిమిత్తం ది. 07-07-2023 తేదీన వాయిదా అయివున్నది. 1వ రెస్పాండెంట్ ది. 07-07-2023 తేదీన పై శ్రీకోర్టు వారి ముందు స్వయంగా గాని, న్యాయవాది ద్వారాగాని హాజరై తన వాదనలను వినిపించుకోవల్సిందిగా కోరడమైనది. లేనియెడల 1వ రెస్పాండెంట్ పరోక్షమున విచారణ జరుగునని తెలియజేయునది.
ఇట్లు: **కాట్రు సత్యనారాయణ**
పిటిషనర్ తరఫు న్యాయవాది
నందిగామ
ది. 27-06-2023, నందిగామ

జిల్లాలో ఘనంగా బక్రీద్ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

బక్రీద్ వేడుకలు జిల్లావ్యాప్తంగా గురువారంనాడు ముస్లిము సోదరులు ఘనంగా నిర్వహించారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** త్యాగానికి ప్రతీక బక్రీద్ అనీ, హిందువులు పరమ పవిత్రంగా భావించే శయన ఏకాదశి ఒకేరోజు రావడంతో మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం పలువురు హిందువులు, ముస్లింలు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్ మాట్లాడారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హిందువులు, ముస్లిములు ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇలియాస్ పాషా, పిప్పళ్ల కాంతారావు, సయ్యద్ ఖాజా, రాళ్లకొట్టు రాము, యశ్వంత్ వర్మ, పి.వి.ఫణి కుమార్, అబ్దుల్ అజీమ్, ఎస్ కె అమీర్, బాజాని, ఫిరోజ్, వుకంటి రాంబాబు, గోకుల్ శివ, దాదా భాయ్, సలీం, అబ్దుల్ జాని లు పాల్గొన్నారు. **గన్నవరం :** త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ముస్తాబాద్ జామియా మస్జిద్ ఇమామ్ హఫీజ్ హసీన్ ఇక్బాల్ అన్నారు. ముస్తాబాద్ ఈద్గాలో జరిగిన బక్రీద్ ప్రత్యేక ప్రార్థన సందర్భంగా సందేశం ఇచ్చారు. ఈద్గా వద్ద ఏర్పాట్లను జామియా మజీద్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. కేసరపల్లి,సూరంపల్లి, తెంపల్లి, దావాజీగూడెం, గన్నవరం గ్రామాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. పేదలకు దానంవంటి కార్యక్రమాలు నిర్వహించారు. **గుడివాడ :** పట్టణంలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని మసీదుల్లో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనల్లో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. బంటుమిల్లి రోడ్డు లోని మియా ఖాన్ (పెద్ద మజీద్), ఈద్గా ప్రాంగణంలో నిర్వహించిన బక్రీద్ ప్రార్థనల్లో వేలాదిగా ముస్లిం సోదరులు పాల్గొన్నారు. మత గురువులు ఖురాన్ సూక్తులు బోధించారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో పేదలకు జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) ఆధ్వర్యంలో భోజనం అందజేశారు. నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, చరణ్ తేజ్, భాగి సుమంత్, శ్రీరామ్ పాల్గొన్నారు. **ఉయ్యూరు :** ఉయ్యూరులో ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఊరేగింపుగా ఖోర్ మసీదుకు వచ్చి పెద్దలను స్మరించుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అబుకలాం, నగరపంచాయతీ కో-ఆప్షన్ సభ్యుడు ఖలీల్ తదితరులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. **అవనిగడ్డ :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. మసీద్ దగ్గర ఉన్న ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, సచివాలయం కన్వీనర్ ఖాదర్ వలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ భాష, షేక్ కరీముల్లా, మసీద్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, షాది ఖానా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **చల్లపల్లి :** చల్లపల్లిలో బక్రీద్ పర్వదిన వేడుకలు గురువారంఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈద్గా మైదానంలో గురువులచే ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. పెద్దలు, యువత, చిన్నారులు పెద్దసంఖ్యలో ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. **మొవ్వ :** మొవ్వ మండలంలో బక్రీద్ వేడుకలు జరిగాయి. పెదపూడి, భట్లపెనుమర్రు, మొవ్వ, కోసూరు (తురకపాలెం), కాజ, నిడుమోలులలో గల మసీదులలో ప్రార్ధనలు చేశారు. **ఘంటసాల :** ఘంటసాలలోని ఘోటకం ఏ కాలనీలోని జామియా మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మసీదు గురువు ఇమామ్ అబ్దుల్ గఫార్ సందేశం ఇచ్చారు. మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ బాషా ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.

గుడివాడలో

ఉయ్యూరులో

గుడివాడలో

గన్నవరం మండలం ముస్తాబాదలో

వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదు : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై తీవ్రస్థాయిలో నేరాలు జరుగుతుంటే నియంత్రించాల్సిన సిఐడి, పోలీసులు, ప్రభుత్వం విధులను గాలికి వదిలేసి నిందితులకు కొమ్ము కాస్తున్నారని టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు ధ్వజమెత్తారు. గురువారం స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో ఎస్సీ సెల్ కృష్ణాజిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న అరాచకాలు చరిత్రలో ఎప్పుడూ చూడలేదన్నారు. దళిత ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి నేడు దళితులకు ద్రోహిగా మారిపోయారని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి ఆ దళితులకు ఏమి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎస్సీ అధ్యక్షురాలు దేవరపల్లి అనిత, సీనియర్ నాయకులు గుమ్మడి విద్యాసాగర్, కొక్కిలిగడ్డ కిషోర్, లింగం విజయ్, చిట్టూరు యువరాజ్, సిలి సుమన్, కొక్కిలిగడ్డ శామ్యూల్, కొడాలి మోషే, నలిగిలి వసంత కుమారి, ఉడుగుల నరేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

క్రికెట్ టోర్నమెంట్ విజేత కవుతరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, టిడిపి నాయకులు వెనిగండ్ల రాము సహకారంతో కూరాడలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారంతో ముగిశాయి. గత 10 రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో విన్నర్స్‌గా కవుతరం శ్రీకాంత్‌టీం మొదటి బహుమతి రూ.10వేలు గెల్చుకుని ట్రోఫీ సాధించింది. రన్నర్స్‌గా గుడ్లవల్లేరు నెహ్రూ నగర్ ఓల్డ్ స్టార్ టీం రెండో బహుమతిగా రూ.5000 ట్రోఫీ సాధించారు. ఈ బహుమతులను వెనిగండ్ల ఫౌండేషన్ ప్రతినిధి పెద్ది శ్రీకాంత్ బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు రాము సహకరిస్తారన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు రాబోయే కాలంలో మరిన్ని నిర్వహిస్తామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

బహుమతి అందజేస్తున్న శ్రీకాంత్

కవిపురం పిఏసిఎస్‌కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-పెడన

మచిలీపట్నంలో జరిగిన కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ 108వ మహాజనసభలో పెడన మండలం కవిపురం పిఏసిఎస్‌లో నూరుశాతం రుణాలు వసూలు చేసిన సందర్భంగా కెడిసిసి చైర్‌పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు , జిల్లా డైరెక్టర్ ఎన్.సూర్యప్రకాశరావు చేతుల మీదుగా సన్మానించారు. ప్రశంసాపత్రం, రికవరీ షీల్డ్‌లను సంఘ చైర్ పర్సన్ తిక్కిశెట్టి వెంకట సీతారాంప్రసాద్ బాబు అందుకున్నారు. సంఘ సిఇఒ జన్యావుల కృష్ణ శంకర్, అసిస్టెంట్ సిఇఒ పల్లపోతు సత్యనారాయణ ప్రసాద్, క్లర్క్ చాపరాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

గుడివాడ : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి తాటిపర్తి తాతయ్య కోరారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గూడపాటి ప్రకాష్‌బాబు అధ్వర్యంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తాతయ్య మాట్లాడుతూ పెంచిన విద్యుత్ సర్‌ఛార్జీలు, ట్రూ అప్‌ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని కోరారు. స్మార్టు మీటర్లు ఏర్పాటు చేయాలనే ఆలోచన వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు దుంపల నాగేశ్వరరావు, మేడ్రీలు బి.నాగరాజు, ఎం.పద్మారావు, గౌరినాయుడు, జి.దుర్గారావు, బవనయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వామపక్షాల నిరసన

ప్రజలపై పెను భారంగా మారిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్‌చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్నిజయప్రదం చేయాలని వామపక్ష నాయకులు గుడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డిలు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. గుడివాడ నాగవరప్పాడులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఆర్‌సిపి రెడ్డి, ప్రకాష్‌బాబు

ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

అవగాహనా సదస్సులో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు రవి వర్మ

ప్రజాశక్తి-గన్నవరం

ప్రతి మానవుడు నిండు నూరేళ్ళ పరిపూర్ణ ఆరోగ్యంతో ఆనందమయమైన జీవనం సాగించాలనేది తన లక్ష్యమనీ, ప్రతి ఒక్కరూ తాతల నాటి ఆహారపు అలవాట్లు పాటిస్తే మంచి ఆరోగ్యం సొంతమవుతుందని అపర ధన్వంతరి, ప్రముఖ గిరిజన ఆయుర్వేద వైద్యులు రవి వర్మ పేర్కొన్నారు. గన్నవరం ఎబి కన్వెన్షన్ హాలులో ప్రముఖ న్యాయవాది కలపాల వెంకటరమణ సౌజన్యంతో డాక్టర్ రవి వర్మ ఆధ్వర్యంలో 'ఆరోగ్య అవగాహనా సదస్సు గురువారం జరిగింది. క్యాన్సర్ నివారణకు దివ్యౌషధం ఉచితంగా పంపిణీ చేశారు. క్యాన్సర్ రోగులు, సీనియర్ సిటిజన్స్, విద్యావంతులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. డాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ 20 ఏళ్ల క్రితం ఇళ్లలో తాతలు ఉదయం 6, మధ్యాహ్నం 12, సాయంత్రం 6 గంటలకు ఆహారం తిని కంటి నిండా నిద్రపోయేవారన్నారు. సాయంత్రం 6 గంటలకు తిని రాత్రి 7 గంటలకు పడుకునే వారన్నారు. నేడు టీవీలతో సిస్టమ్ పోయి రాత్రి 11 లకు పడుకుంటున్నారన్నారు. సెల్‌ఫోన్‌తో ప్రతిఒక్కరూ ఎక్కువ సేపు గడుపుతుండటంతో నిద్ర పోయిందన్నారు. దీనితో కొన్ని జబ్బులు వచ్చాయనీ,బ్రేక్ పాస్ట్ వచ్చి ఆహారం విధానం పోయిందన్నారు.టైం లేకుండా తినటంతో బిపి, షుగర్, థైరాయిడ్, జంక్ ఫుడ్ వల్ల క్యాన్సర్, ఇతర రోగాలు వస్తున్నట్లు చెప్పారు. అనంతరం క్యాన్సర్ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. సాధారణ రోగులను పరీక్షించి అవసరమైన మందులు ఇచ్చారు. కె.వి రమణ యూత్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. తొలుత ధన్వంతరి యజ్ఞం నిర్వహించారు. కె.వి.రమణ డాక్టర్ రవి వర్మను ప్రత్యేకంగా సత్కరించారు.

డెమో చేస్తున్న డాక్టర్ రవివర్మ

మాట్లాడుతున్న అశోక్ ఓంకార్

మోడీ విధానాలను తిప్పికొట్టాలి : ఓంకార్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ప్రపంచం ముందు దేశ ప్రతిష్టతను దిగజారుస్తున్న నరేంద్ర మోడీ విధానాలను తిప్పికొట్టాలని, కేంద్రంలోని బిజెపి పాలనకు చరమగీతం పాడాలని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్ అన్నారు. ఎంసిపిఐ(యు) పొలిట్‌బ్యూరో సమావేశం నేపథ్యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న ద్వేష పూరిత పాలన వలన దేశం యొక్క ప్రతిష్ట దిన దినం ప్రపంచ దేశాల ముందు దిగజారిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధాన ఫలితమే ఆర్మీ భీమ్ చంద్రశేఖర్‌పై మతోన్మాద గుండాల దాడులన్నారు. ప్రశ్నించే గొంతులపై కేసులు, జైల్లో పెట్టటం ఉపా, రాజద్రోహం లాంటి కేసులు పెట్టుతున్నారని మండిపడ్డారు. విదేశాల్లో పర్యటన ముగించుకొని వచ్చి మధ్యప్రదేశ్, (భోపాల్)లో జరిగిన ఎన్నికల సభలో మోడీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్నారు. దానిలో భాగంగానే ఉమ్మడి పౌర స్మృతి (యుసీసీ) తేవాలనటం దేశంలో విభిన్న జాతుల, మతాల బహుళత్వపు రాజ్యాంగ స్వేచ్ఛపై దాడి అని, దీన్ని ఎంసిపిఐ(యు) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రస్తుతం వామపక్ష – సామజిక శక్తులు ఐక్యత తక్షణ అవసరం అని పొలిట్‌బ్యూరో నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీబీ సభ్యులు కాటం నాగభూషణం, అనుభవ్ దాస్ శాస్త్రి, గదగొని రవి, పల్లెపు ఉపేంద్ర రెడ్డి, మహేందర్ నేహా, శ్రీ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఖాదర్ బాషా పాల్గొన్నారు.

బాధితునికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఆటోలో మర్చిపోయిన రూ.80 వేల ల్యాప్‌టాప్‌ని గంట వ్యవధిలో సీసీ కెమెరాలు సహాయంతో ఫిర్యాదుదారునికి అందజేసిన ఘటన వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.

పోలీసులు తెలిపిన వివరాల మేరకు గొల్లపూడికి చెందిన భాగ్యతేజ్ నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ (విజువల్ కమ్యూనికేషన్స్) సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మానేపల్లి భాగ్య తేజ్ తన ఇంటి వద్ద నుండి ఆటో ఎక్కి కాలేజీకి వెళ్తుండగా కెఆర్ మార్కెట్ వద్ద ఆటో దిగాడు. అక్కడ వేరే ఆటో మారే నేపథ్యంలో ల్యాప్‌టాప్ కలిగి ఉన్న తన బ్యాగ్‌ను ఆటోలో మరిచిపోయాడు. దీంతో వెంటనే సంబంధిత విద్యార్థి భాగ్యతేజ్ వన్‌టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేశాడు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రావి సురేష్ రెడ్డి పర్యవేక్షణలో క్రైమ్ సబ్ ఇన్స్కెక్టర్ కె. రఘునాథ్ మరియు వారి సిబ్బంది సీసీ కెమెరాల సహాయంతో గంట వ్యవధిలో ఆటోను గుర్తించి ల్యాప్‌టాప్ కలిగి ఉన్న బ్యాగును గురువారం ఫిర్యాదుదారునకు తిరిగి అందజేశారు. భాగ్యతేజ్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ రావి సురేష్ రెడ్డికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపాడు.

శ్రీవారిని దర్శించుకున్న డిసిపి దంపతులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: తొలి ఏకాదశి సందర్భంగా చిట్టినగర్లో వేంచేసివున్న పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి పోలీస్ క్రైమ్ డిప్యూటీ కమిషనర్ పల్లా

వెంకటరత్నం శ్రీనివాసరావు దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి గురువారం స్వామివారిని దర్శించుకున్నారు. వారిని ఆలయ కమిటీ అధ్యక్ష్యులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు (న్యాయవాది), కార్యవర్గసభ్యులు కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, పిళ్లా విజయ్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: జిల్లా అభివద్ధిలో, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడంలో కీలకపాత్ర వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులో తప్పొప్పులను సరి చేసుకునేందుకు గాంధీనగర్‌లోని ఎపిఎన్‌జిఓ హోమ్‌లో నాలుగు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఆధార్ సెంటర్‌ను గురువారం కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరాలంటే ఉద్యోగుల సహకారం అవసరమన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ప్రతి నెలా మూడవ వారం లో అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి తమ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించనున్నామని ఢిల్లీరావు తెలిపారు. ఎపి ఎన్జీవో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆశించిన ఫలితాలను సాధించేందుకు ఉద్యోగులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన డిమాండ్లు ప్రివిలైజేషన్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అలాగే వివిధ శాఖల నుంచి పొందే విధంగా కషి చేయడం పాటు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా గతం సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో

పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.సాంబశివరావు, పెన్షనర్ల సంఘం నాయకులు కె.దాలినాయుడు, విష్ణువర్ధన్, ఎపి ఎన్జీవో సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సతీష్ కుమార్, ఎం.రాజుబాబు, కె. మధుసూదనరావు, బివి రమణ, డి.విశ్వనాథ్, కె.శివలీల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ భారాలు తగ్గించాలని సంతకాల సేకరణ

ప్రజాశక్తి-వన్‌టౌన్: విద్యుత్ ఛార్జీల భారాలు తగ్గించాలని ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం సిపిఎం ఆధ్వర్యంలో జరిగింది. సిపిఎం పశ్చిమ నగర్ కమిటీ ఆధ్వర్యంలో వన్‌టౌన్ నెహ్రూ బొమ్మ సెంటర్ వద్ద ప్రజల సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించారు. సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి సత్యాబాబు మాట్లాడుతూ మంచి రోజులు, మంచి పాలన అంటూ ప్రజలపై మోయలేని కరెంటు చార్జీల భారాలను కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు మోపుతున్నాయని తెలిపారు. ఆదాని కార్పొరేట్ కంపెనీల దోపిడీకి సామాన్య ప్రజల్ని ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసగిస్తున్నారుని మండిపడ్డారు. సర్దుబాటు చార్జీల భారాలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని, హిందుజా ఇతర కార్పొరేట్ కంపెనీలతో చేసుకున్న తప్పుడు ఒప్పందాలు రద్దు చేయాలని, ఓవర్ లోడ్ చార్జీల పేరుతో దోపిడీ ఆపాలి డిమాండ్ చేశారు. వామపక్షాల ఆధ్వర్యంలో 30వ తేదీ ఏపీఎస్పీడీసీఎల్ ఐదవ నెంబర్ రోడ్డు రమేష్ హాస్పటల్ ఎదురుగా ఉన్న కార్యాలయం వద్ద జరిగే ధర్నాని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే. సూరిబాబు, నగర నాయకులు ఈవీ నారాయణ, కె.వెంకటరత్నం, పి.రాజు, శ్రీనివాస్, సీతయ్య, సూర్యనారాయణ. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రెడీ ఫర్ నెక్ట్స్‌ను ప్రారంభించిన వి బిజినెస్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రపంచ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా వి సంస్థ రెడీ ఫర్ నెక్ట్ డిజిటల్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను వినియోగించుకోవడానికి, ఎంఎస్ఎంఈలకు పరిశ్రమలను అనుసంధానం చేయడంతో పాటు వినియోగదారులకు సమాచారం అందించేందుకు వినూత్న కాన్సెప్ట్‌ను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ వెబ్‌సైట్‌లో సైన్ అప్ అవడం ద్వారా సమపంలోని వి రిటైల్ స్టోర్‌లో సంప్రదించడం ద్వారా పరిమిత కాలపు ఆఫర్లను పొందవచ్చని తెలిపారు.

'వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలు'

ప్రజాశక్తి-వన్‌టౌన్: వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని టిడిపి పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ విమర్శించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మన రాష్ట్రం మూలధన వ్యయం దారుణంగా ఉందన్నారు. మూలధన వ్యయం తక్కువ ఖర్చు పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో ఆదాయ మార్గం తగ్గి, ఖర్చులు పెరిగి, రాష్ట్రం మరీ అప్పుల పాలవుతుందని దుయ్యబట్టారు. అలాగే ఇక్కడ యువతకు ఉపాధి కల్పన లేక, పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిపోతున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బడుగు వెంకన్న, సయ్యద్ ఇమ్రాన్, నందం భవానీప్రసాద్ పాల్గొన్నారు.

ఎపిఎస్పీఎఫ్ విజయవాడ జోన్ కమాండంట్‌గా శంకరరావు

ప్రజాశక్తి-భవానీపురం

ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీ ఎఫ్) విజయవాడ జోన్ కమాండంట్‌గా ముద్దాడ శంకరరావు బుధవారం విజయవాడ భవానీపురం నందు గల జోన్ కమాండంట్ వారి కార్యాలయం నందు బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకూ తిరుపతి కమాండెంట్‌గా పనిచేశారు. ఎస్పీఎఫ్ విజయవాడ జోన్ పరిధిలోకి ఉమ్మడి కష్ణా జిల్లాలోని బ్యాంకు కరెన్సీ చేస్టుల సెక్యూరిటీ, శ్రీ దుర్గ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఏపి సెక్రెటరియేట్, గన్నవరం ఎయిర్ పోర్ట్, ఎన్‌టిటిపిఎస్ థర్మల్ పవర్ స్టేషన్, ఏపి హైకోర్టు సెక్యూరిటీ, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో పనిచేస్తున్న సిబ్బంది వస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల సంస్థల ఆస్తులను

కాపాడటంలో ఈ దళం కీలకభూమిక పోషిస్తోంది. ఇక్కడ పనిచేస్తున్న కమాండెంట్ డాక్టర్ కెఎన్ రావు రాజమహేంద్రవరం కమాండెంట్‌గా బదిలీ అయ్యారు.

అందరూ సోదరభావంతో మెలగాలి

బక్రీదు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: నగరంలోని పలుచోట్ల బక్రీద్ నమాజులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నిమతాల వారు సోదరభావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. బక్రీద్ సందర్భంగా జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన వెంకటమహేష్ ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. గుప్తా సెంటర్ మదీనా మసీద్ ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో ఏలూరి సాయి శరత్, తమ్మిన లీలా కరుణాకర్, గన్ను శంకర్, హనుమాన్, సయ్యద్, దారా రాము,పైలా పవన్, బొట్ట సాయి కుమార్, సుఖాసి భాను, చలమలశెట్టి శ్రీనులతో పాటుగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. చిట్టినగర్ మోతి మసీద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో షేక్ అమీర్ బాష, బొమ్ము రాంబాబు, వేవిన నాగరాజు, ఏందాసిన జగదీష్, కరీముల్లా, ప్రశాంత్, మర్జీ, సాంబ, రాజు పాల్గొన్నారు. 50వ డివిజన్ ముస్లిం సోదరి సోదరులకు కార్పొరేటర్ బోయి సత్యబాబు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. త్యాగం, దాన ధర్మాలకు ప్రతీకగా బక్రీద్ వంటి పండగలు నిర్వహించడం మానవుల్లో సేవా సహాయాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: బక్రీద్ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో టిడిపి సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ త్యాగ స్ఫూర్తికి అత్యున్నత భక్తికి ప్రతీక అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నం మండల పరిధిలో మస్జిద్ మరియు ఈద్గాలలో ఈదుల్ అదహ ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ప్రతిఒక్కరూ తాము సంపాదించిన దాంట్లో కొంత పేదలకు ఇవ్వాలని ఇస్లాం ధర్మం సూచిస్తుందని సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా తెలిపారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం మసీదులో జరిగిన బక్రీద్ నమాజ్‌లో మత గురువులు తౌఫిక్ రజా ముత్తవల్లి ముస్తఫా పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.